TGTEL/25/A0977

# తొవ్వ

స్వగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 85 | ఆదివారం 23-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## పెద్దపల్లి జిల్లాలో ఇసుక మాఫియా దారుణం

### చెక్ డ్యామ్‌ను కూల్చేసిన దుండగులు

**పెద్దపల్లి,నవంబర్22:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలో గల చెక్ డ్యాము ను గుర్తు తెలియని దుండగులు పేల్చివేశారు. గుంపుల మానేరు వద్ద గల చెక్ డ్యాం ను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు పేల్చివేయడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. గుంపుల మానేరు పై ఉన్న చెక్ డ్యామ్ ను సుమారుగా 19 కోట్లతో నిర్మించిన ఈ చెక్ డ్యాముమను , వ్యవసాయ భూమికి వినియోగించుకునే నీరు సుమారు 6 వేల ఎకరాల భూమి సాగు వినియోగంలో ఉండేదని ఈ ఇసుక మాఫియా దుండగులు రాత్రి రాత్రి పేల్చి పేల్స్ వేసి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారని రైతులు ఆందోళన చెందారు. గుంపుల మానేరు ఒడ్డున ఉన్న దేవాలయానికి సుమారుగా రోజుకు 500 మంది భక్తులు వచ్చి ఇక్కడ పుణ్య స్థానాలు ఆచరించి దేవుని దర్శనం చేసుకొని వెళ్లేవారని ఈరోజు ఈ చెక్ డాం పేల్చివేయడంతో వాటర్ అంతా కిందికి వెళ్లిపోయాయని దానివల్ల భక్తులకు ఆటంకం ఇబ్బందులకు గురైనట్లుగా తెలిపారు.

## అల్పపీడనంతో తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్,నవంబరు 22:**

తెలంగాణలో రాగల రెండురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మలక్కా జలసంధిలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం ఉదయం 8.30 గంటలకు దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణశాఖ తెలిపింది. పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తర్వాతి 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల పొగమంచు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం సైతం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని వివరించింది. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పొడి వాతావరణం ఉంటుందని వివరించింది.

# ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు


### చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు

**ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు**

**అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్22**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకార మైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.




# సింథటిక్ డ్రగ్స్ మహా ప్రమాదం

### ప్రపంచ ఉగ్రవాదానికి దాంతోనే ఊపిరి

**రెండింటి ఆర్థిక మూలాలనూ దెబ్బతీయాలి**

**అందుకు ప్రపంచదేశాలు కలిసి పని చేయాలి**

**జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు**

**పర్యావరణ లక్ష్యాలను సాధిద్దాం: జీ20 తీర్మానం**



**జోహెన్నెస్‌బర్గ్, నవంబరు 22:** ఉగ్రవాదం-మాదకద్రవ్యాల వెన్ను విరిచేందుకు జీ-20 ఉమ్మడిగా కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ సరఫరా, వినియోగం శరవేగంగా విస్తరిస్తోందని, ఉగ్రవాదానికి ఇంధనంగా పనిచేస్తున్న ఈ సమస్యను సత్వరమే అరికట్టాల్సి ఉందని చెప్పారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ వల్ల ప్రజారోగ్యం దెబ్బతినడమే కాకుండా, సమాజంలో సుస్థిరత ప్రమాదంలో పడుతుందని, ప్రపంచ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఇక్కడ జీ20 సదస్సులో ప్రసంగించారు. ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ వెన్ను విరిచేందుకు జీ20 దేశాల ఆర్థిక, పాలన, భద్రత వ్యవస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నెట్‌వర్క్ మధ్య నిధుల సరఫరా జరగకుండా చూడాలని, ఉగ్రవాద సంస్థలకు ఫండింగ్ అందకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రపంచదేశాలన్నీ కలిసికట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సదస్సులో మోదీ నాలుగు అంశాలను ప్రతిపాదించారు. అందులో ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ మొదటి అంశం. ప్రపంచంలోని అన్ని జాతుల జీవన విధానాల్లోని ప్రత్యేకతను కాపాడుకుంటూ తర్వాతి తరాలకు అందించే విషయంలోనూ ప్రపంచ దేశాలు శ్రద్ధ చూపాలన్నారు. ఆఫ్రికా దేశాల ప్రజల నైపుణ్యాన్ని ప్రపంచ అవసరాలకు తగ్గట్లుగా పెంపొందించే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. భారత్ పది లక్షల మంది ఆఫ్రికన్ నిపుణులను తయారుచేసే బాధ్యతను తీసుకుంటుందని చెప్పారు. జీ20 దేశాలు ప్రకృతి విపత్తులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అంతర్జాతీయ ఆరోగ్య రక్షణ వ్యవస్థలను రూపొందించాలని కోరారు. సూడాన్, కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్‌లలో శాంతి కోసం భారతదేశం పని చేస్తుందని ప్రకటించారు. శుక్రవారం రాత్రి ఆయన జోహెన్నెసబర్గ్‌లో ప్రవాస భారతీయులను కలిశారు. శనివారం బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గూటెరెసతో సమావేశం అయ్యారు.

# దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

**ఆత్మాహుతి బాంబర్ ఉమర్‌కు నిధులు**

**డాక్టర్లే నిధులు సమకూర్చారని గుర్తింపు**

**న్యూఢిల్లీ,నవంబర్22 :** ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమవుతున్న కొద్దీ పలు కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు 2023 నుంచి కుట్రలు పన్నుతున్నట్టు సమాచారం ఇప్పటికే వెలుగులోకి రాగా, ఢిల్లీ పేలుడు కేసులో నిందితులుగా ఉన్న డాక్టర్లే స్వయంగా సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్‌కు నిధులు సమకూర్చినట్టు తాజాగా వెలుగుచూసింది. కేసులో నిందితులైన డాక్టర్లంతా కలిసి రూ.26 లక్షలు సమకూర్చి నట్టు తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్ రూ.5 లక్షలు, డాక్టర్ అదిల్ అహ్మద్ రాథర్ రూ.8 లక్షలు, డాక్టర్ ముఫర్ అహ్మత్ రాథర్ రూ.6 లక్షలు, డాక్టర్ ఉమర్ రూ.2 లక్షలు, డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు కంటిబ్యూట్ చేసినట్టు చెబుతున్నారు. పోగుచేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేం దుకు డాక్టర్ ఉమర్‌కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదాలోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్ధాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరోవైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారంపై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది. అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

# సత్యసాయి ఆశిస్సులతో అగ్రస్థానానికి భారత్

**సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**సాయి సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్**



**పుట్టపర్తి,నవంబర్ 22**

సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుదైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

# తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

### ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు



**న్యూఢిల్లీ,నవంబర్ 22:** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెలడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ - డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ - ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం –దేవి ప్రసన్న, భువనగిరి - బీర్ల ఐలయ్య, గద్వాల - రాజీవ్ రెడ్డి, హన్మకొండ - ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ - సయ్యద్ ఖలీద్ సహిఫుల్ల జగిత్యాల - నందయ్య, జనగాం - ధన్వంతి, జయశంకర్ - భూపాల పల్లి కరుణాకర్, కామారెడ్డి - మల్లికార్జున ఆలెలను నయిమించారు.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

### వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు

హైదరాబాద్,నవంబర్ 22: మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

**సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్ ముఖ్య అతిథి గా మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండే**





**తొవ్వ ,మహబూబాబాద్ నవంబర్ 22:** సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత సాధ్యమైందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండేబి అన్నారు శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన మహారాష్ట్ర ఎంపీ, జిల్లా కలెక్టర్ మహబూబాబాద్: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా.ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్‌ఏ150 ఐక్యత పాదయాత్రను ఎన్టీఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ సుగ్దేరావు బొండే, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం, విడివిడిగా ఉన్న భారతదేశంలో ఏక తాటిపై నడిపించిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన కొనియాడారు. భారతీయులమంతా స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని, పటేల్ అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడవాలని, చెడు వ్యసనాలు మరియు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. అలాగే ఆత్మ నిర్భర్భారత్ ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం మొక్క నాటి నీరు పోసి, జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్, డివైఎస్ఓ, ఓలేటి జ్యోతి మదార్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, రాజేశ్వరరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వంచే నామినేట్ చేయబడ్డ మెంబర్స్ సింగారపు సతీష్, తాడపూర్ణ చందర్, ప్రేమ్ రాయుడు మై భారత్ వాలంటీర్లు, బానోతు వీరన్న నాయక్, బాదావత్ సురేష్ నాయక్, వెల్దండ సురేష్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1500 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు సామాన్యులకు ఎండమావేనా!

'ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాలు నాలుగు గోడల మధ్యలో పాలన చేస్తున్నట్టు కాకుండా పారదర్శకంగా చేస్తున్నట్టు ఉండాలి. పౌరులకు తెలియని స్థలమనేది ఉండకూడదు. రహస్య ప్రాంతాల్లో అవినీతి పెరిగిపోతుంది. అదే బహిరంగ ప్రదేశాల్లోనైతే నిర్మూలించబడుతుంది' అని అమెరికా మాజీ అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ అన్నారు. మన దేశంలో సమాచార హక్కు చట్టం ( రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 ) అమలులోకి వచ్చి 2025 అక్టోబర్ 12వ తేదీ నాటికి ఇరవై ఏండ్లు పూర్తి అయ్యింది. దేశ ప్రజాస్వామ్య పునాదిని పటిష్టంగా ఉంచే కీలకమైన చట్టాల్లో ఇది ఒకటి.

ఓటు హక్కు తర్వాత అంతటి ప్రాధాన్యత కూడా దీనికే ఉంది. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి రెండు దశాబ్దాలైన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఇన్నేండ్లైనా కానీ.. ఆర్టీఐ అమలు తీరు 'మేడి పండు చందం'గానే ఉంది. సమాచార పారదర్శకతపై ప్రభుత్వాలు, అధికారులు చెప్పే మాటలకు.. చేతల్లో పొంతనే లేదు. సమాచార హక్కు చట్టం ద్వారా ఆఫీసుల్లో పాలన రికార్డుల వివరాలను పొందడానికి ఎన్నో సవాళ్లను, అడ్డంకులను, వైఫల్యాలను ఎదుర్కొం టున్నారు. దీనికి పాలకులు, అధికారుల నిర్లక్ష్యం, పొరపాట్లు, వ్యవస్థాగత లోపాలు వంటివే కారణాలుగా ఉన్నాయని చెప్పొచ్చు.

**దేశ చట్టాల్లో ఇదొక మైలురాయి**

రాజ్యాంగం తర్వాత అంతటి ప్రాముఖ్యత ఆర్టీఐకే దక్కింది. పార్లమెంట్ చేసిన చట్టాల్లో ఇదొక మైలురాయిగా నిలిచిపోయింది. అవినీతి నిర్మూలన, విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని తగ్గించడంతోపాటు పారదర్శకతను పెంపొందించడం, సుపరిపాలనను అందించడం ఈ చట్టం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. పంచాయతీ నుంచి ప్రధాని ఆఫీసు దాకా.. వివిధ స్థాయిల్లో జరిగే అవినీతిని బయటపెట్టడం, జవాబుదారీతనాన్ని పెంచడం, అభివృద్ధి, సంక్షేమాలపై తెలుసుకోవడం, ప్రభుత్వ రికార్డుల తనిఖీ ఆర్టీఐ సామాన్యులకు కల్పించిన ఒక ప్రధాన అస్త్రం కూడా. ఇది అమలులోకి వచ్చి ఇరవై ఏండ్లే అయినా.. దీనికి తొలి అడుగు పడినది దశాబ్దాల కిందటే అని చెప్పొచ్చు. 1976లో ఉత్తరప్రదేశ్? స్టేట్ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ.. " ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పని తీరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తప్పకుండా ఇవ్వాల్సిందే.! సమాచార హక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమని, స్వేచ్ఛ హక్కు 19(1)(ఏ)లో ఇమిడి ఉందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే సమాచార హక్కు చట్టం రూపొందించుకోవాలనే ఆలోచన పాలకుల్లో వచ్చింది. అనంతరం 2005 నుంచి అమలులోకి వచ్చింది.

**విజయాలెన్నో..అడ్డంకులన్నే..**

రెండు దశాబ్దాల కాలంలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారులు సాధించిన విజయాలెన్నో ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా .. 2జీ స్పెక్ట్రం కేటాయింపులు, కామన్వెల్త్ గేమ్స్, కోల్ గేట్ స్కామ్ అవినీతి గుట్టు బయట పెట్టడంలో ఆర్టీఐ కీలకంగా నిలిచింది. జాతీయ ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్, రికార్డుల తనిఖీలో ఎంతో సమర్థవంతంగా వినియోగించుకునేలా దోహదపడింది. ఇక దరఖాస్తుదారులకు అడ్డంకులు కూడా చాలా ఎక్కువే. సమాచారం ఇచ్చేందుకు అధికారులు కావాలనే ఆలస్యం చేయడం, లేదా అసంపూర్తిగా ఇవ్వడం, లేదంటే దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితులను నూటికి తొంభై శాతం మంది ఎదుర్కొంటుంటారు. అవినీతి బహిరంగ పరిచే ఆర్టీఐ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడడం, దాడులు వంటివి చేస్తున్నారు. ఇప్పటివరకు వందల మంది కార్యకర్తలు హత్యకు గురయ్యారు. వేలమంది దాడులు ఎదుర్కొన్నారు. దేశంలో సామాన్యులు సమాచార హక్కును పొందడంలో ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులను ఎదుర్కొంటున్నట్టు సర్వేలు తేల్చిచెబుతున్నాయి. 30 రోజుల గడువులోపు ఇవ్వాల్సిన సమాచారానికి నెలల, ఏండ్లకు ఏండ్లు ఎదురు చూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం, పారదర్శకత పాటించకపోవడం కారణాలని సమాచార నిపుణులు సైతం పేర్కొంటున్నారు.

**అవగాహన కల్పించని ప్రభుత్వాలు**

దేశంలోని పౌరులకు ఆర్టీఐ ఒక శక్తిమంతమైన సాధనం అయినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో సరిగా అవగాహన కల్పించడం లేదు. ప్రచారమూ చేయడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలామందికి ఆర్టీఐ ఉందనేది కూడా తెలియదు. తద్వారా ఆఫీసుల్లో సమాచారాన్ని పొందే హక్కు సామాన్యులకు దక్కడం లేదు. పాఠశాల స్థాయి నుంచే సమాచార హక్కు ప్రాధానత్యపై అవగాహన పెంపొందించాలి. కేంద్ర, రాష్ట్రాల కమిషన్ల వెబ్?సైట్లు కూడా యూజర్ - ఫ్రెండ్లీగా లేవు. అప్లికేషన్ల ఫాలోఅప్, ఓటీపీల్లో లేట్, పేమెంట్ ఫెయిల్యూర్లు వంటి టెక్నికల్ ఇష్యూలు దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారాయి. దరఖాస్తుదారులు కావలసిన సమాచారం పొందేందుకు నగదును చెల్లిస్తున్నా.. సమాచారం ఇవ్వకుండా.. చట్టాన్ని సరిగా అమలు చేయకుండా నీరుగార్చుతున్నారు. ఇలాంటివి కూడా చట్టాన్ని బలహీనం చేస్తూ.. పారదర్శకతకు విఘాతంగా మారాయి. ఆర్టీఐ కమిషన్లను బలోపేతం చేసి.. డిజిటల్ టెక్నాలజీని మెరుగుపరచాలని దరఖాస్తుదారులు, సమాచార నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్టీఐ విజయవంతం అమలవ్వాలంటే కమిషన్లను క్రమానుగతంగా బలోపేతం చేస్తుండాలి. మౌలిక వసతులు కల్పిస్తుండాలి. దరఖాస్తులను,అప్పీళ్లను సకాలంలో పరిష్కరించాలి. ఇలా సమాచారం వేగంగా, స్పష్టంగా పొందినప్పుడే సామాన్యులు ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా భాగస్వాములవుతారు. ఇలా చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ఆఫీసుల్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటే.. ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. మెరుగైన సేవలను అందడంతోపాటు అధికారుల్లో పారదర్శకత కూడా పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. ఇలాంటి చర్యలు తీసుకున్నప్పుడే ప్రజాస్వామ్య విజయవంతానికి ఓటు హక్కు మాదిరిగానే సమాచార హక్కు తయారవుతుంది.




**పేరుకుపోతున్న లక్షల దరఖాస్తులు**

దేశంలో కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరుగా సమాచార హక్కు కమిషన్లు ఉన్నప్పటికీ ఎవరూ.. చట్టాన్ని సరిగా అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్రాల్లోని కమిషన్లలో ఏటేటా లక్షల్లో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. అప్పీళ్లపైనా విచారణ వేగంగా, సరిగా జరగడంలేదు. ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే. సకాలంలో నియామకాలు చేయడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన వ్యక్తులను నియమించడం లేదు. ఇలాంటి ఆరోపణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి సందర్భానుసారం సామాజిక మాధ్యమాల్లోనూ చూస్తుంటాం కూడా. 2019లో సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 13,16లను కేంద్ర ప్రభుత్వం సవరించి.. సమాచార కమిషనర్ల పదవీ కాలాన్ని నిర్ణయించే బాధ్యతను కట్టబెట్టుకుంది. కేంద్రం తీరుతో సమాచార కమిషనర్ల స్వతంత్రతకే ముప్పు తలెత్తిందని, సమాచార హక్కు చట్టం ఉనికి ప్రమాదమని సమాచార నిపుణుల నుంచి విమర్శలెన్నో వచ్చాయి. ఆర్‌టీఐ జబ్బుపడిన చట్టంగా మారిందని వ్యాఖ్యలు కూడా చేశారు.

**డాక్టర్.చంటి ముదిరాజ్**
**వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు**
**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ**

# మావోయిస్టులపై సానుభూతి వ్యక్తం చేస్తే కఠిన చర్యలు

**హనుమకొండ జిల్లాలో హిడ్మా ఫ్లెక్సీ పెట్టిన వారిపై కేసులు**

**తొవ్వ, ప్రతినిధి. నవంబర్ 22** మావోయిస్టులపై సానుభూతి వ్యక్తం చేస్తూ ఫ్లెక్సీలు నిరసనలు తెలిపితే కేసులు తప్పవని హనంకొండ పోలీసులు హెచ్చరించారు. హనుమకొండ జిల్లా వేలేరులో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా ఫ్లెక్సీ కలకలం రేపింది.

సురేష్, బచ్చయ్య ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఫ్లెక్సీలో 'ఓ వీరుడా నువ్వు కన్న కళ దోపిడీ లేని స్వేచ్ఛ దేశం. నీ సింధూరం పీడిత జనా నికి కొత్త పొద్దు. ప్రజల గుండెల్లో నీ చరిత్ర సజీవం. పీడిత జనాల స్వేచ్ఛా పోరాటా నికి నీవు నిత్యం రణభేరి నినాదం. జనతన సర్కార్ ఆశయం చిరస్థాయి వీరుడా హిడ్మా.. నీ పోరాటం అమరం'.. అంటూ ఫ్లెక్సీలో రాసి ఉంది.

దీంతో ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మావోయిస్టులపై సానుభూతి వ్యక్తం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు



# విప్లవోద్యమనికి మరణం లేదు

**అమరుల ఆశయ స్ఫూర్తితో ముందుకెళ్తాం**
**'ఆపరేషన్ కగార్' తో నష్టపోయాం**
**తిరిగి పునరుత్తేజం పొందుతం**
**సామూహిక కార్యకలాపాలపై ఫోకస్ చేస్తాం**
**డిసెంబర్ 2 నుంచి**
**పీఎల్జీఏ 25వ వార్షికోత్సవాలు, మావోయిస్టు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ లేఖ**




**తొవ్వ, ప్రతినిధి.నవంబర్ 22 :** అంతరాలు ఉన్నంతవరకు విప్లవోద్యమం బ్రతికే ఉంటుందని అమరులు నింపిన స్ఫూర్తితో తిరిగి పునరుత్తేజం పొంది ప్రజల మధ్య నిలబడతామని 'ఆపరేషన్ కగార్'తో పార్టీకి తీవ్ర నష్టాలు జరుగుతున్నప్పటికీ విప్లవోద్యమం ఇంకా జీవించి ఉందని, అదే స్ఫూర్తిని కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు, పీఎల్జీఏ యోధులకు, ప్రజా సంఘాలకు, పీడిత ప్రజలకు మావోయిస్టు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎంసీ) పేర్కొంది. మావోయిస్టు పార్టీకి చెందిన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎస్జీ) 25వ వార్షికోత్సవాలను డిసెంబర్ 2 నుంచి 8 వరకు దేశవ్యాప్తంగా విప్లవోత్సాహంతో జరుపుకోవాలని పిలుపునిచ్చింది. తాజాగా సీఎంసీ పేరుతో విడుదలైన 16 పేజీలతో లేఖ విడుదల చేసింది. 'ఆపరేషన్ కగార్' ఎదుర్కొంటూ పార్టీ, పీఎస్జీఏ, ప్రజా సంఘాలు, విప్లవోద్యమాన్ని కాపాడుకోవాలని, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల కూటమికి వ్యతిరేకంగా, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీ జేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటాన్ని తీవ్రతరం చేయాలని సీఎంసీ11 నెలల్లో 320 మంది కామ్రేడ్లు అమరులు 2024 డిసెంబర్ నుంచి 2025 నవంబర్ వరకు అంటే 11 నెలల కాలంలో దేశవ్యాప్తంగా 320 మంది మావోయిస్టు కామ్రేడ్లు అమరులయ్యారని లేఖలో సీఎంసీ ప్రస్తావించింది. వారిలో పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవ రావు అలియాస్ బస్వరాజు, 8 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు, 15 మంది రాష్ట్ర కమిటీ స్థాయి నేతలు ఉన్నారని తెలిపింది. కేవలం ఒక్క ఛత్తీస్గఢ్లోనే 243 మంది అమరులు అయ్యారని, ఈ హఠాత్పరిణామం మావోయిస్టు పార్టీతో పాటు విప్లవోద్యమానికి తీవ్ర నష్టమని వెల్లడించింది.ఆదేశించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం ముందు ఉన్న ప్రధాన లక్ష్యాలను లేఖలో స్పష్టంగా ప్రస్తావించింది. మొదట నాయకత్వ, బలగాల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లుగా పేర్కొంది. అదేవిధంగా గెరిల్లా యుద్ధ నియమాలను కచ్చితంగా అమలు చేయడం, కేంద్రీకృత బలగా లను వికేంద్రీకృతం చేయాలని నిర్ణయించినట్లుగా వెల్లడించింది. అటవీ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో రాజకీయ, సైనిక, సామూహిక కార్యకలాపాలను విస్తరించడంపై ఫోకస్ పెట్టనున్నట్లు తెలిపింది. శత్రు బలగాలకూ నష్టం 'ఆపరేషన్ కగార్'లో పోరాటంలో భాగంగా పీఎల్టీఏ ఆత్మరక్షణ గెరిల్లా ప్రతి చర్యల్లో 116 మంది పోలీసులు, కేంద్ర బలగాల సిబ్బంది మరణించారని పేర్కొంది. అదే విధంగా 208 మంది గాయపడ్డారని వెల్లడించింది. అనేక ఐఈడీ దాడులు, ఆంబుష్లు, పోలీసు ఇన్ఫా ర్మర్లు, బీజేపీ నాయకులపై దాడులు జరిగాయని పీఎల్డీఏ తన సందేశంలో తెలిపింది. మా పార్టీలో అంతర్గత విభేధాలు లేవని పేర్కొంటూ ఇది సంధి కాలమని విప్లోవోద్యమం లో ప్రజల మధ్య ప్రజలతోనే ఉంటామని పేర్కొన్నారు.

# రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు

**రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే అమ్మాలనే కుట్ర**
**9,298 ఎకరాలను విక్రయానికి పెట్టారనే ఆరోపణ**
**పరిశ్రమల భూములను ప్రైవేట్‌కు ఎలా అప్పగిస్తారని ప్రశ్న**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్, 22 నవంబర్**



తెలంగాణలో భూవిక్రయాల వివాదం మరింత వేడెక్కుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,298 ఎకరాల భూమిని కేవలం రూ.4,500 కోట్లకే విక్రయానికి పెట్టిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంతో రూ.4 లక్షల 95 వేల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు చెప్పినట్టు భూమి 4,740 ఎకరాలు కాదని, వాస్తవానికి 9,298 ఎకరాలని స్పష్టమైన ఆధారాలతో నిరూపించగలనని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. పార్టీలకు సంబంధం లేకుండా, 50%-%60 ఏళ్ల క్రితం పరిశ్రమల కోసం కేటాయించిన భూములను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఆజామాబాద్ పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణలో అధిక వసూళ్లు చేయాలని చట్టబద్ధం చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతం విలువకే అప్పగించేందుకు ప్రయత్నించడం రాష్ట్రానికి భారీ నష్టమని హరీశ్ అన్నారు. "రూ.5 లక్షల కోట్లు విలువైన భూమిని రూ.5 వేల కోట్లు ఎలా అవుతాయి? రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడే ఆదాయం వచ్చే భూములను అసెంబ్లీ, మంత్రివర్గ చర్చలు లేకుండా ఏకపక్షంగా ఎలా విక్రయిస్తారు?" అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజల ధనసంపదను ఇలా వేగంగా అప్పగించడం అన్యాయమని వ్యాఖ్యానించారు. భూములను వేలం వేస్తే ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు సంపాదించగలదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అవకాశం కోల్పోయి రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన భూములను బహుళ అవసరాలకు ఎలా అనుమతిస్తారని నిలదీశారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి పంపించాలని నిర్ణయం ఉంటే, గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటకు పంపించడం ఏ విధానం అని ఆయన ప్రశ్నించారు. భూవివాదం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తున్నది.

# నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

**- మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్ - గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ**





హైదరాబాద్,నవంబర్ 22 : తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామీప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు, యానాది తదితర గిరిజన తెగలున్నాయి. అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు.

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా ఫైన్ ఆర్ట్స్ రంగంలో ఇరు ప్రాంతాలకు చెందిన పెయింటింగ్స్, ఫోటో ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు,సాహిత్య చర్చలు నిర్వహించారు. లిటరేచర్ లో సాహిత్య అకాడమీ గ్రహీతలైన గోరటి వెంకన్న, అలక్ నంద దాస్ గుప్త, అంపశయ్య నవీన్,అనిందయో రాయ్, గీతా రామస్వామి లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా సాధికారత, స్పోర్ట్స్, ఫిలిం ఫెస్టివల్ లను అద్భుతంగా నిర్వహించారు. ప్రధానంగా, ఐమాక్స్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ లో త్రిపుర, సిక్కిం,అస్సామ్,మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల ప్రముఖ సినిమాలతోపాటు తెలంగాణాకు చెందిన బలగం, పొ÷-టటెల్, నా బంగారు తల్లి, మల్లేశం లాంటి సినిమాలను ప్రదర్శించారు.

ఈకార్యక్రమంలో ప్రముఖ నటులు ప్రియదర్శి, దిల్ రాజు, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రియాంక, ఈశాన్య రాష్ట్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు. తెలంగాణా-ఈశాన్య రాష్ట్రాల క్రీడలపై చర్చా గోష్ఠులు, ఫుట్ బల్ ప్రదర్శన మ్యాచ్ లు అద్భుతంగా జరిగాయి. ప్రధానంగా, ఇరు ప్రాంతాలకు చెందిన సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షో హైలెట్ గా నిలిచింది. నవంబర్ 22 న హైటెక్స్ లో జరిగిన ముగింపు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లు పాల్గొనడంతో ఈ మూడు రోజుల కార్యక్రమాలు అద్భుతంగా ముగిశాయి. తిరిగి, రెండవ విడత కార్యక్రమాలు నవంబర్ 25 వ తేదీ నుండి 27 వరకు హైదరాబాద్ లో జరుగనున్నాయి.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

**- సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం - పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము**







**పుట్టపర్తి,నవంబర్22:** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు.

పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాది మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

# పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ

**- సిఐఐ సమ్మిట్ తరవాత ప్రపంచంలో పెరిగిన ప్రాధాన్యం - పెట్టుబడిదారులు ఆంధ్రా వైపు చూస్తున్నారు**

**- వైసిపి నేతలు ఏం మాట్లాడుతారో తెలియదు - మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు**

**అమరావతి,నవంబరు 22** విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ తర్వాత ప్రపంచమే మన వైపు చూస్తుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది.. వైసీపీ నేతలు రాష్ట్రంలో ఏం మాటాడుతున్నారో వాళ్లకే తెలియటం లేదు.. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వైసీపీ నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చింది.. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవు.. యువ నేత నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో 20 లక్షలు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నాం అన్నారు. గత ఐదేళ్లు ధాన్యం కొనుగోలు విషయంలో వైసీపీ ఏం చేసిందని మంత్రి శ్రీనివాసరావు అడిగారు. అయితే, నేడు 3 లక్షలు మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొలుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు తెలిపారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా గన్నీ సంచులు తీసుకుంటే, వాళ్లకు డబ్బులను చెల్లిస్తున్నామన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. జిల్లాలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి, త్వరలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయి.. అలాగే, త్వరలో విజయనగరంలో ఐటీ కంపెనీలు పెట్టబోతున్నారు.. రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లుకు పంపించిన గంటల వ్యవధిలోనే అన్నదాతల అకౌంట్లో సొమ్ము జమ అవుతుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు.

# సేవే ధర్మం..ప్రేమే మార్గం

**తన సందేశాలతో బాబా పరివర్తన**

**లక్షల మందికి తాగునీటి వసతి సౌకర్యం**

**పేదలకు ఉచితంగా వైద్య సేవల కల్పన**

**సాయి శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**

**పుట్టపర్తి,నవంబర్22:** సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు. 7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవం తులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పుట్టపర్తి చేరుకున్న ఉపరాష్ట్రపతి

**ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు**





**పుట్టపర్తి,నవంబరు 22:** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పుట్టపర్తిలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ సహా అనేక రంగాల ప్రముఖులు హాజరవుతున్నారు. శనివారం ఉదయం వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. తాజాగా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత, అధికారులు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పూర్ణచంద్ర ఆడిటోరియం వద్దకు చేరుకున్నారు. శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను తిలకించారు. సత్యసాయి బాబా మహా సమాధిని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు.

# రాజధాని రైతులకు పూర్తి న్యాయం

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు**

**ఆరు నెలల్లో సమస్యల పరిష్కారం**

**ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు పూర్తి**

**కోర్టు కేసులు, వైకాపా తీరువల్ల కొంత ఆలస్యం**

**త్రిసభ్య కమిటీలో సమస్యలపై విస్తృతంగా చర్చ**

**రైతులకు మంత్రులు నారాయణ, పెమ్మసానిల హామీ**



**అమరావతి,నవంబర్22**
రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని పురపాకల శాఖ మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు.రాజధాని ప్రాంత రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. ఖచ్చితంగా ఆరు నెలల్లో రైతుల సమస్యలకు పరిష్కారం వస్తుందన్నారు. కోర్ట్ కేసులు.. ఇతర కారణాల వల్ల ఆలస్యం అయిందని చెప్పారు. ఒకరిద్దరు వాళ్ల స్వార్థం కోసం చెప్పే అంశాలను నమ్మవద్దని మంత్రి అన్నారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారుల తో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ఎ÷-లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశం అవుతుందని పెమ్మసాని అన్నారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ శనివారం భేటీ అయ్యిందన్నారు.అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు. సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరిబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరిబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు. గ్రామకంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వరికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తామన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు. 90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళు పోయాయన్నారు. దీంతో డిసెంబర్ 5 నుంచి సరిహద్దు రాళ్ళ సమస్య పరిష్కరిస్తామన్నారు. అపోహలు నమ్మొద్దని రైతులకు చెబుతున్నామని.. రెండు వారాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమవుతుందని తెలిపారు. సమస్యలన్నింటినీ ఆరు నెలలలోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్లలో సరిహద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రెండు వైపుల మాత్రమే సర్వే రాళ్లు వేయగలిగామన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సెట్ అయ్యాక మిగిలిన రెండు వైపులా సర్వే రాళ్లు వేస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రావాలని తెలిపారు. రాజధాని గ్రామాల్లో శ్మశానాలు లేవన్నారు. మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలో డీపీఆర్ రెడీ చేస్తామని.. డీపీఆర్ తయారు చేశాక గ్రామ సభలు పెట్టి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# పుట్టపర్తి చేరుకున్న రాష్ట్రపతి

**ముర్మకు ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు**



**పుట్టపర్తి,నవంబర్22:**
సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనడానికి శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్ధసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే లు కలిసి రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఉన్న సత్యసాయి బాబా మహాసమాధికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, తదితరులు నివాళు లర్పించారు. ప్రశాంతి నిలయంలోని ఆలయంలో రాష్ట్రపతి ప్రార్థించారు. వేద పండితులు కలిసి రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ అండమాన్ మధ్యలో అల్పపీడనం

**ఎపికి వాతావరణ శాఖ భారీ వర్ష సూచన**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**అమరావతి,నవంబర్22:**
మలక్కా- దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాయుగుండం మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 48 గంటల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప, జిల్లాల్లో తేలికపాటి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఇటీవల మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. అనేక జిల్లాల్లో వర్ష బీభత్సం కొనసాగింది. ఆ పరిస్థితులను నుంచి ప్రజలు కోలుకుంటున్న తరుణంలో మరోసారి వర్షాలు ఏపీని ముంచెత్తనున్నాయి. ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ ఈనెల 24 సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తరువాత 48 గంటల్లో పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ పలు ముఖ్య సూచనలు చేసింది. ప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రైతులు వెంటనే కుప్పలు వేసుకోవాలని తెలిపింది. పండిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా సురక్షితంగా భద్రపరచుకోవాలని సూచించింది. ధాన్యం తడిసి రంగు మారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని పేర్కొంది. తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ సూచనలు చేసింది.

# కవులు రచయితలు కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు

**సాంస్కృతిక కళా సంపదలు భావితరానికి వన్నెతగ్గని వనరులు..**

**కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కండి..**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ,నవంబర్22:**
కవులు రచయితలు కళాకారులు అందిస్తున్న సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలని భారత సంస్కృతి సాంప్రదాయాలు భావితరానికి తరగని వనరులవంటివని కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కొహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను అందించిన సాంస్కృతి రచన కళా సంపదలు భావితరానికి తరగని వనరులలాంటివన్నారు. రచయితలు కళాకారులు కళలను ఆదరించిన ప్రదేశం ఎప్పటికి ప్రజ్వరిల్లుందన్నారు. ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షించుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ కవులు రచయితలు కళాకారులు కార్టూనిస్టులను ప్రోత్సహిం చేందుకు కథలు కవితలు కార్టూల పోటీలను నిర్వహించి జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ కన్వీనర్ కలిమిశ్రీ ఇతర సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చేవారికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయతలు కళాకారులకు పుట్టినిల్లువంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయతలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్‌టి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయతలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు బడి ఏలుబడిలో తెలుగు భాషను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కార్టుల పోటీలలో గెలుపొందిన కార్టూన్ల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఏపి సృజనాత్మక మరియు సంస్కృతి సమితి సిఇఓ రేగుళ్ళ మల్లికార్జున రావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ప్రసిద్ధ రచయిత డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు శ్రీమతి మంజులూరి కృష్ణ కుమారి, కృష్ణా జిల్లా రచయతల సంఘం ప్రధాన కార్యదర్శి డా. జి . పూర్ణచంద్, సాహితీ ఫౌండేషన్ చైర్మన్ చిన్ని నారాయణ రావు, పుట్ట సురేంద్రబాబు కవులు రచయతలు కార్టూనిస్టులు సాంస్కృతిక సాహిత ప్రియులు కళాకారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం కోసం కలసి పనిచేస్తున్నా

**స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హనుమకొండ,నవంబర్22 :**
ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

ఈ నోటీసులపై మరింత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు. ఉప ఎన్నికలు వచ్చిన పక్షంలో కచ్చితంగా మళ్లీ పోటీ చేస్తా. ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం నాకు ఉందని కడియం అన్నారు. ఇందులో రాజకీయం లేదన్నారు.

# 2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం

**- తొలి టెస్టులో ఇంగ్లాండ్?పై ఘన విజయం**

**- ఆసీస్ ను ఊచకోత కోసిన ట్రావిస్ హెడ్ - 10 వికెట్లతో సత్తా చాటిన మిచెల్ స్టార్క్**



ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో 28.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని కైవసం చేసుకుంది.రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై టీ20 తరహా బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. 69 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదనుకున్న మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(49 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు. ఈ విజయంతో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 29 నుంచి కాన్‌బెర్రా వేదికగా ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్(61 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఓలీ పోప్(58 బంతుల్లో 4 ఫోర్లతో 46), జెమీ స్మిత్(22 బంతుల్లో 6 ఫోర్లతో 33) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(7/58) ఏడు వికెట్లతో నిప్పులు చెరిగాడు. బ్రెండన్ డొగ్గెట్(2/27) రెండు వికెట్లు తీయగా.. కామెరూన్ గ్రీన్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది. అలెక్స్ క్యారీ(26), కామెరూన్ గ్రీన్(24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ట్రావిస్ హెడ్(21) విఫలమయ్యాడు. బెన్ స్టోక్స్(5/23) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ (3/45) మూడు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్(2/11)కు రెండు వికెట్లు దక్కాయి.ఇక 40 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 164 పరుగులకు ఆలౌటైంది. గస్ అట్కిన్సన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37), ఓలీ పోప్(57 బంతుల్లో 2 ఫోర్లతో 33) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ (3/55)తో పాటు స్కాట్ బోలాండ్ (4/33) నాలుగు వికెట్లు పడగొట్టాడు.బ్రెండన్ డొగ్గెట (3/51) మూడు వికెట్లు తీసాడు. దాంతో ఆసీస్ ముందు 205 పరుగుల లక్ష్యం నమోదైంది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించడం ఆసీస్‌కు కష్టమవుతుందని అంతా అనుకున్నారు. కానీ ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి టీ20 బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ట్రావిస్ హెడ్ ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసి కేవలం 21 పరుగులే చేశాడు. కానీ, చివరి ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ చేసే అవకాశం రావడంతో, దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. హెడ్ మొదటి నుంచే వేగంగా పరుగులు చేశాడు, పెర్త్ పిచ్‌పై కష్టంగా కనిపించిన 205 పరుగుల టార్గెట్‌ను సులభతరం చేశాడు. కేవలం 36 బంతుల్లోనే హెడ్ తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది యాషెస్ చరిత్రలో మూడవ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డ్. ఆ తర్వాత కూడా హెడ్ ఆగకుండా కేవలం 69 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ వేగంతో ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన వారి జాబితాలో హెడ్ సంయుక్తంగా మూడో స్థానానికి చేరుకున్నాడు. అలాగే, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది ఐదవ వేగవంతమైన సెంచరీ రికార్డు.ట్రావిస్ హెడ్ చేసిన ఈ సెంచరీ యాషెస్ సిరీస్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. యాషెస్ సిరీస్ చరిత్రలో ఇది రెండవ అత్యంత వేగవంతమైన సెంచరీ. హెడ్ తన 69 బంతుల సెంచరీతో గిల్‌బర్ట్ జెస్సోప్ రికార్డును బద్దలు కొట్టాడు. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ కొట్టాడు. యాషెస్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు మాత్రం ఆడం గిల్‌క్రిస్ట్ పేరిట ఉంది. అతను 2006-07 యాషెస్‌లో కేవలం 57 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.

# ముగిసిన తొలి రోజు ఆట..

**- మలుపు తిప్పిన కుల్దీప్ యాదవ్!**

**- 6 వికెట్లకు సౌతాఫ్రికా 247 పరుగులు - సునాయస క్యాచ్ లు నేలపాలు**

గౌహతి టెస్ట్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 6 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. మూడో సెషన్‌లో భారత జట్టు 81వ ఓవర్లో కొత్త బంతిని తీసుకోవడంతో భారత్ కం బ్యాక్ చేయగలిగింది. కొత్త వ్యూహం పనిచేసింది. ఎందుకంటే ఆ తరువాతి ఓవర్లో మహ్మద్ సిరాజ్ ఓ వికెట్ తీశాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా సెనురన్ ముత్తుసామి, కైల్ వెరెయిన్ నాటౌట్‌గా నిలిచారు. దక్షిణాఫ్రికాకు చెందిన బ్యాట్స్‌మెన్‌లు బ్యాటింగ్‌లో మంచి ప్రారంభం ఇచ్చారు. కానీ ఎవరూ పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్రమ్, రయాన్ రికల్టన్ 82 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పారు. తరువాత కేవలం 3 బంతుల వ్యవధిలో మార్క్రమ్, రికల్టన్ ఇద్దరూ అవుట్ అయ్యారు. ఆ తర్వాత టెంబా బావుమా, ట్రిస్టన్ స్టబ్స్ 84 పరుగుల మరో మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. దాంతో రెండు సెషన్లు సఫారీలే ఆధిపత్యం చెలాయించారు.రెండో సెషన్ ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. అయితే మూడో సెషన్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి వికెట్లు తీశారు. మూడో సెషన్‌లో 26.5 ఓవర్లు బౌలింగ్ చేసి 92 పరుగులు ఇచ్చి 3 విలువైన వికెట్లు తీశారు. మొదటి 2 సెషన్లలో భారత బౌలర్లు కేవలం 2 వికెట్లు తీయగా, చివరి సెషన్‌లో కొత్త బంతి తీసుకున్నాక భారత బౌలర్లు 3 వికెట్లు పడగొట్టారు. రెండో రోజు ఉదయం భారత జట్టు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను 300 పరుగుల లోపే ముగించాలని భావిస్తుంది. ఆదివారం ఉదయం పిచ్ అనుకూలిస్తే సఫారీలు తొలి సెషన్లో ఆలౌట్ అవుతారు.రెండో టెస్టులో తొలిరోజు కుల్దీప్ యాదవ్ ఆకట్టుకున్నాడు. 3 వికెట్లు కీలక వికెట్లు తీసి దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెంచాడు. కానీ మరో ఎండ్‌లో అంతగా సహకారం లభించలేదు. గౌహతి టెస్ట్‌లో మొదటి రోజున భారత్ తరపున విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు. గౌహతిలోని బర్సపరా స్టేడియం తొలిసారిగా టెస్ట్ మ్యాచ్‌కి ఆతిథ్యం ఇస్తోందని తెలిసిందే. మొదటి రోజు దక్షిణాఫ్రికా తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ట్రిస్టన్ స్టబ్స్ నిలిచాడు. 49 పరుగులు చేసిన స్టబ్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో రాహుల్ క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు.దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా 41 పరుగులు చేయగా, మార్క్రమ్ 38, మరో ఓపెనర్ రియాన్ రికెల్టన్ 35 పరుగులు చేశారు. టోనీ డె జోర్జి 28 పరుగులకు సిరాజ్ బౌలింగ్ లో ఔటయ్యాడు. సమష్టిగా ఆడి పరుగులు చేయడంతో ఒక్క హాఫ్ సెంచరీ నమోదు కాకున్నా తొలిరోజు ఆటలో దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 247 రన్స్ చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అయితే బుమ్రా వేసిన ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మార్క్రమ్ ఇచ్చిన సునాయస స్లిప్ క్యాచ్‌ను




కేఎల్ రాహుల్ నేలపాలు చేశాడు. ఈ అవకాశాన్ని అతను సద్వినియోగం చేసుకున్నాడు. మరో రెండు రనౌట్ అవకాశాలను కూడా భారత్ చేజార్చుకుంది. ఇక టీ బ్రేక్‌కు ముందు మార్క్రమ్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో సౌతాఫ్రికా 82/1 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభంలోనే ర్యాన్ రికెల్టన్‌ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో ట్రిస్టన్ స్టబ్స్, టెంబా బవుమా జట్టును ఆదుకున్నారు. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించిన ఈ జోడీ.. ఓపికగా ఆడుతూ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. దాంతో సౌతాఫ్రికా 156/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.మూడో సెషన్‌లో భారత బౌలర్లు చెలరేగారు. 84 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన బవుమా-స్టబ్స్ జోడీని జడేజా విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన బవుమాను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే స్టబ్స్‌ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్ చేసి హాఫ్ సెంచరీ చేయకుండా అడ్డుకున్నాడు. టోనీ డీ జోర్జ్జి, వియాన్ మల్డర్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేయగా.. కుల్దీప్ యాదవ్ మరోసారి అడ్డుకున్నాడు. మల్డర్(13)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. కొత్త బంతిని అందుకున్న తర్వాత టోర్నీ డీ జోర్జి(26)ని సిరాజ్ కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. ఆ తర్వాత నాలుగు బంతులకే బ్యాడ్ లైట్ కారణంగా ఆట ఆగిపోయింది. తొలి రెండు సెషన్లలో ఒక్కో వికెట్ మాత్రమే తీసిన భారత్.. ఆఖరి సెషన్‌లో మాత్రం 4 వికెట్లు పడగొట్టింది. ఇందులో కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు.

# రోహిత్ శర్మకే మళ్లీ వన్డే కెప్టెన్సీ!



సౌతాఫ్రికాతో తొలి టెస్టులో గాయపడ్డ కెప్టెన్ శుభ్?మన్ గిల్ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. గువాహటి వేదికగా సౌతాఫ్రికాతో శనివారం ప్రారంభమైన రెండో టెస్టుకు దూరమయ్యాడు. దీంతో వైస్‌కెప్టెన్ రిషభ్ పంత్ ఈ మ్యాచ్‌కు కెప్టెన్ బాధ్యతలు స్వీకరించాడు. అయితే సౌతాఫ్రికా ఈ పర్యటనలోనే టెస్టు సిరీస్ ముగిశాక, వన్డే, టీ20 సిరీస్?లు ఆడాల్సి ఉంది. వన్డే సిరీస్? ఈనెల 30న ప్రారంభం కానుంది. ఈ క్రమంలో అభిమానుల్లో ఓ సందేహం నెలకొంది.ప్రస్తుతం సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్? ఆడుతున్న భారత్ మరో 8 రోజుల్లోనే వైట్ బాల్ సిరీస్?లో బరిలో దిగాల్సి ఉంది. అయితే భారత వన్డే జట్టుకు? కూడా శుభ్?మన్ గిల్?నే కెప్టెన్. దీంతో ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షనలో ఉన్న గిల్ మరో 8 రోజుల్లో కోలుకుంటాడా? అనే సందేహాలు మొదలయ్యాయి. గతకొంత కాలంగా గిల్ విశ్రాంతి లేకుండా క్రికెట్ ఆడడం, ఇకపై టీమ్‌ఇండియాకు కీలక సిరీస్?లు ఉన్న నేపథ్యంలో అతడి విషయంలో బీసీసీఐ జాగ్రత్తగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ పరిస్థితుల్లో గిల్? పూర్తిగా కోలుకోకముందే జట్టులోకి తీసుకురావడం అసాధ్యం. అలాగే వన్డే వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా ప్రస్తుతం గాయం నుంచి రికవరీ అవుతున్నాడు. గత నెలలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగా అయ్యర్ గాయపడ్డాడు. అప్పట్నుంచి అయ్యర్ జట్టుకు దూరమయ్యాడు. ఇప్పటికీ అతడు పూర్తి ఫిట్?నెస్ సాధించలేదని తెలుస్తోంది. దీంతో అయ్యర్? కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్?లో బరిలోకి దిగడం దాదాపుగా అసాధ్యమే! అలా కెప్టెన్, వైస్ కెప్టెన్ ఇద్దరూ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో రానున్న వన్డే సిరీస్?లో జట్టుకు ఎవరు సారథ్యం వహిస్తారు? అనేది ఆసక్తిగా మారింది. ఒకవేళ గిల్, అయ్యర్ దూరమైతే టీమ్‌ఇండియాను ఎవరు నడిపిస్తారనేది అభిమానుల మదిలో ఉన్న ప్రశ్న. దీంతో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మకు మళ్లీ కెప్టెన్ బాధ్యతలు అప్పగిస్తారా? అని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేస్తున్నారు. అలా రోహిత్?కు కెప్టెన్సీ ఇస్తే బాగుంటుందని కామెంట్లు చేస్తున్నారు. అంతేకాకుండా జట్టు పరంగా చూసుకుంటే అది ఉత్తమమైన ఛాయిసే. కానీ, బీసీసీఐ ఆ నిర్ణయం తీసుకోవడం దాదాపు అసాధ్యం! ఎందుకంటే ఒకసారి కెప్టెన్సీ నుంచి తప్పించిన తర్వాత మళ్లీ బాధ్యతలు ఇచ్చే ఛాన్స్ లేదు.అయితే గిల్?కు ఇప్పుడున్న గాయం పెద్దదేమీ కాదు. ఇప్పటికే గిల్ కోలుకుంటున్నాడు. వన్డే సిరీస్?కు ఇంకా వారం సమయం ఉంది. మెడనొప్పి నుంచి కోలుకోవడానికి ఈ గ్యాప్ సరిపోతుంది. ఈ క్రమంలో గిల్ త్వరితగతిన కోలుకొని జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. అలా వస్తే, వన్డే సిరీస్?లో కూడా గిల్? నడిపిస్తాడు. ఒకవేళ రాకపోతే ఇంకో యువ ఆటగాడికి సారథిగా ఎంపిక చేసే అవకాశాలను బీసీసీఐ కనుగొనవచ్చు!

# గంభీర్ తప్పిదాలు పునరావృతం

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అనాలోచిత నిర్ణయాలే కారణమనే అభిప్రాయం వ్యక్తమైంది. సరైన కాంబినేషన్‌తో బరిలోకి దిగకపోవడం.. పిచ్ కండిషన్స్ తగ్గట్లు జట్టును సిద్ధం చేయకపోవడం.. స్పెషలిస్ట్ బ్యాటర్లకు బదులు ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వడం, ఏకపక్షంగా టర్నింగ్ ట్రాక్‌ను సిద్ధం చేయడం వంటి తప్పిదాలు టీమిండియా ఓటమికి కారణమయ్యాయనే విమర్శలు వచ్చాయి.ముఖ్యంగా మూడో స్థానంలో సాయి సుదర్శన్‌కు బదులు స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించడం టీమిండియాకు తీవ్ర నష్టం చేసింది. దాంతో సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఓటమిపాలైంది. ఈ ఓటమి నుంచి గంభీర్ ఏ మాత్రం పాఠాలు నేర్చుకోలేదు. గౌహతి వేదికగా శనివారం ప్రారంభమైన రెండో మ్యాచ్‌లోనూ గంభీర్ అవే తప్పిదాలను పునరావృతం చేశాడు. పిచ్ కండిషన్స్‌ను సరిగ్గా అంచనా వేయలేకపోయిన గంభీర్.. మరోసారి ఆల్‌రౌండర్లకే ప్రాధాన్యత ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 2 మార్పులతో బరిలోకి దిగింది. శుభ్‌మన్ గిల్, అక్షర్ పటేల్ స్థానాల్లో సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి తుది జట్టులోకి వచ్చారు.

ఏ మాత్రం ఫామ్‌లో లేని నితీష్ కుమార్ రెడ్డిని తుది జట్టులోకి తీసుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీ చేసిన తర్వాత అతను ఒక్క మ్యాచ్‌లోనూ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. బౌలింగ్‌లోనూ ప్రభావం చూపడం లేదు. ఈ క్రమంలోనే 8వ స్థానంలో వచ్చి 20 పరుగులు చేసేందుకు నితీష్ కుమార్ రెడ్డిని తీసుకుంటారా? అనే విమర్శలు వస్తున్నాయి.తాజా మ్యాచ్‌లో పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. టీమిండియా ఎక్స్‌ట్రా స్పెషలిస్ట్ పేసర్‌తో బరిలోకి దిగితే అడ్వాంటేజ్‌గా ఉండేది. కానీ నితీష్ కుమార్ రెడ్డిని తీసుకొని మూల్యం చెల్లించుకుంది. అతనితో నాలుగు ఓవర్లు మాత్రమే వేయించిన భారత్.. మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు. ధారళంగా పరుగులివ్వడంతో పక్కనపెట్టింది. ఓవైపు బుమ్రా, సిరాజ్ కట్టడిగా బౌలింగ్ చేసి ఒత్తిడిని పెంచితే నితీష్ పరుగులు వచ్చి ఆ ప్రెజర్‌ను రిలీజ్ చేశాడు. దాంతో పంత్ మళ్లీ అతనికి బంతిని ఇచ్చే సాహసం చేయలేదు. ఈ క్రమంలోనే నితీష్‌ను ఎందుకు తీసుకున్నారనే ప్రశ్నలు వస్తున్నాయి. నితీష్ బదులు మూడో పేసర్‌ను ఆడించి పరిస్థితి మరోలా ఉండేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

## ఎమ్మెల్యే మురళి నాయక్

### ఏఎంసీ చైర్మన్ చేతుల మీదుగా పంట నమోదు,సమగ్ర ఎరువుల యజమాన్య పత్రాలను రైతులకు అందజేత






తొవ్వ:కేసముద్రం,నవంబర్ 22,:
కేసముద్రం మండలం మహమూద్ పట్నం, కల్వల గ్రామాలలో వానాకాలం 2025 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్. సొసైటీ అధ్యక్షులు వెంకన్న అధ్యక్షతన ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మహబూబాబాద్ శాసనసభ్యులు ,కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి చేతుల మీదుగా వ్యవసాయ శాఖ,సహకార సంఘం ఆధ్వర్యంలో తయారుచేసిన పంట నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్య పత్రాలను ప్రారంభోత్సవం చేసి రైతులకు అందజేయడం జరిగింది, ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ... వానాకాలం సీజన్లో రైతులు పడినటువంటి ఇబ్బందులు రైతులకు కలగకుండా ఈ యాసంగి సీజన్ నుంచి యూరియా ఇతర ఎరువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతులకు ఈ యొక్క కార్డు ఉపయోగ పడుతుందని,పంటల నమోదు రైతులకు కావలసిన ఎరువుల వివరాలు ఈ కార్డులో పొందపరుస్తాయని, రైతుల పంటలకు అనుగుణంగా యూరియా ఇతర ఎరువులను ఈ కార్డు ద్వారా విడతల వారీగా తమకు కావలసినటువంటి ఎరువులను తీసుకోవచ్చని,పంట నమోదు మార్కెటింగ్ కూడా సులభంగా చేసుకోవచ్చని,విస్తీర్ణం వారీగా పంటల వారీగా, ఈ పత్రంలో పొందుపరచడం తో మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా గాని, ఆగ్రో రైతు సేవ కేంద్రాల ద్వారా గాని, ప్రైవేటు దుకాణాల వద్ద గాని, ఎరువులను పొందవచ్చని వారు వివరించారు, రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో ఈ యొక్క పంట నమోదు,సమగ్ర ఎరువుల యాజమాన్య పత్రాన్ని మన మహబూబాద్ జిల్లా నుంచి ప్రారంభించడం జరిగిందని,వారు తెలియజేశారు, పంటలకు కావలసిన మోతాదులో ఎరువులను వాడి, భూమి ఆరోగ్యాన్ని, మానవుల ఆరోగ్యాన్ని కాపాడాలని, రైతులకు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్లు,గండి శ్రీనివాస్,సురేష్, వ్యవసాయ విస్తరణ అధికారి,వి.లావణ్యవి, మండల నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# కులంతర వివాహం పేరుతో సంఘ బహిష్కరణ చట్ట విరుద్ధం

### ...లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



**తోవ నవంబర్ 22 చౌటుప్పల్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ పట్టణంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల సమావేశం లో నక్క శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నరేష్ స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ సమాజంలో కులాంతర వివాహం చేసుకున్న వారిని సంఘ బహిష్కరణ చేయడం చట్ట విరుద్ధం ఇలాంటి బాధితులకు పోలీసులు రక్షణ కల్పించాలని సూచించారు అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండలంలో రోడ్డు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది కాబట్టి వెంటనే రోడ్లను పునరుద్ధరించాలని తెలియజేశారు నక్క శ్రీను మాట్లాడుతూ మా తంగడపల్లి గ్రామంలోని మత్స్యకారుల సొసైటీలో నెంబర్ గా ఉన్న నన్ను కుల సంఘం నుంచి మరియు సొసైటీ నుంచి బహిష్కరిస్తున్నామని అందుకు కారణం కులంతర వివాహమే అని దూషిస్తున్న మా సొసైటీ ప్రెసిడెంట్ పైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను కోరినప్పటికీ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు వీలైనంత త్వరగా మా తంగడిపల్లి మత్స్యకారుల సొసైటీ అధ్యక్షుడు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల మహేష్ ముదిరాజ్, పల్లె వెంకట్ రెడ్డి, నక్క వెంకటేష్, మైల పుల్లయ్య, రసమల్ల శ్రీనివాస్, చామల చింటూ అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

### సిఐటియు మండల కన్వీనర్ పెరుమాండ్ల బాబుగౌడ్




**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 22**
కార్మికుల హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ పెరుమాండ్ల బాబు గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చందా నరేష్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల నిబంధనలను సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి పెట్టుబడిదారుల

# ఆక్రమిత ప్రభుత్వ భూమి వెలికితీసిన రెవెన్యూ అధికారులు

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

### తహసిల్దార్ రమేష్ బాబు



**తోవ్వ, నరసింహులపేట, నవంబర్ .22:**
నరసింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వేంచేసి ఉన్న పెద్దగుట్ట, గుట్ట శిఖము ప్రభుత్వ భూమిలో నుండి గుట్ట చుట్టూ పూర్వం నుండి చుట్టు ప్రక్కల వ్యవసాయ భూములకు హార్ వెస్టర్ లు, తీసుకెళ్ళుటకు, పండించిన పంటలు ఇంటికి చేర్చుటకు వాహనాలు వెళ్ళే వీలుగా దారి వుండేదని అట్టి దారిని ఆక్రమించుకొని చుట్టూ పెన్షన్ తిప్పుతున్నారని రైతులు, గొర్ల కాపరులు శుక్రవారం ఉదయం స్థానిక తహశీల్దార్ కి ఫిర్యాదు చేయడంతో తహశీల్దార్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ అఖిల్, సర్వేయర్ శ్రీ నిత్య గుట్ట ప్రాంతానికి వెళ్లి పనులను నిలిపివేశారు. అనంతరం శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండల సర్వేయర్ శ్రీ నిత్య, గ్రామ పరిపాలన అధికారి యాఖుబ్ పాషా ట్రైనీ సరయర్ లు కలిసి సర్వే నెంబర్ 1192 విస్తీర్ణం ఎ. 4-3700 గుంటలు, సర్వే నెం. 1193 విస్తీర్ణం 17-3000 గుంటలు గల పట్టా భూమి సర్వే చేసి హద్దులు నిర్ణయించి ఆక్రమిత ప్రభుత్వ భూమిని వెలికితీసి రైతుల



సమక్షంలో హద్దులు చూపించడం జరిగింది. అనంతరం తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ పెద్దగుట్ట ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1207 లో విస్తీర్ణం ఎ.198 -00 00 గుంటలు రెవెన్యూ రికార్డు ప్రకారం వున్నదని అట్టి ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారినైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సర్వే లో సర్వేయర్ శ్రీ నిత్య, జి పి ఓ యాఖుబ్ పాషా తో పాటు ట్రైనీ సర్వేయర్ లు మహేష్, పవన్, హరీష్, ప్రసన్న, వి ఆర్ ఏ వెంకటనారాయణ, రైతులు వేల్పుల వెంకట్రాంనర్సయ్య, వేముల రాంరెడ్డి, వేముల బుచ్చమ్మ, వేముల శోభారెడ్డి, వనుకూరి వెంకటనర్సయ్య, వేముల విజయపాల్ రెడ్డి, సుంకరి చంద్రయ్య, వేముల విజయ్ కుమార్, వనుకూరి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం శ్రీనివాస్ చుట్టు ప్రక్కల రైతులు తదితరులు వున్నారు. తెలియజేశారు .

# పార్వతమ్మ గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

### నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి భూదానం చేసిన స్థలదాతలకు ఘన సన్మానం



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 22**
మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెదల్లా యాదవ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన చేసిన అనంతరం స్థల దాతలైన కీర్తిశేషులు సొంటి రెడ్డి వెంకట్ రెడ్డి లతమ్మ ల కుమారులు కీర్తిశేషులు సొంటిరెడ్డి యాకుబ్ రెడ్డి, కీర్తిశేషులు సొంటి రెడ్డి జనార్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నారాయణరెడ్డి, సొంటి రెడ్డి మల్లారెడ్డి లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ చందా నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ లతో కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారని గమనించిన ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామంలో అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలు, స్థానిక ఎమ్మెల్యే నిధులతో త్వరలోనే చేపడతామన్నారు. అదేవిధంగా ఎంపీ నిధులు సుమారు 7 లక్షల రూపాయలతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మండలంలో ఘనవిజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామ పంచాయతీకి మూడు గుంటల భూమి దానం చేసిన దాతల సహకారం మరువలేనిదన్నారు. వారి పేరు చిరస్థాయిగా నిలుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధిలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మట్ట వెంకటరెడ్డి, యాకూబ్ రెడ్డి, తోట యాకయ్య, వెంకట్రాం నరసయ్య, పెరుమాండ్ల జగన్ బాబు, నర్సిరెడ్డి,జానపాటి మంగమ్మ, నాయకులు సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు.

ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందన్నారు. ఆత్మ నిర్భయ పేరుతో బిజెపి ప్రభుత్వం బరితెగించి ఈ చర్యలకు పూనుకుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో కార్మిక సంఘాలు ఐదు సంవత్సరాలుగా వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి కార్మిక చట్టాలను అమలు చేయకపోతే దేశవ్యాప్త ఆందోళనలకు సిఐటియు సిద్ధమవుతుందన్నారు. అందులో భాగంగానే సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 22న మండల కేంద్రాల్లో ప్రదర్శనలు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జరప తలపెట్టిన ధర్నా ప్రదర్శనను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొల్లం ఎల్లయ్య, హమాలీ సంఘం నేతలు తదితరులున్నారు.

# మహిళా హక్కుల్ని కాలరాస్తున్న మనువాదాన్ని తిప్పి కొట్టాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

**యాదాద్రి జిల్లా బీరామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 22**




మహిళలపై పెరుగుతున్న వేధింపులు,అత్యాచారాలు హింస సమాజాన్ని ప్రతిఘటిస్తూ మహిళలు ముందుకు పోవాలని మహిళా హక్కలని కాలరాస్తున్న మనువాద మతోన్మాద సిద్ధాంతాన్ని తిప్పి కొట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జనవరి మాసంలో హైదరాబాదులో జరగబోయే ఐద్వా అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలనె పిలుపులో భాగంగా రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో 'మహిళలపై మనువాద మతోన్మాద ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తరతరాలుగా మహిళలపై వివక్షత కొనసాగుతుందని ఆర్ఎస్ఎస్- బిజెపి మనువాద సిద్ధాంతం దానికి ఆద్యం పోస్తూ పెంచి పోషిస్తుందని విమర్శించారు. బిజెపి అధికారం చేపట్టాక బేటి బచావో-బేటి పడావో అంటూ కేవలం అర్భాటాలకి మాత్రమే పరిమితం అయింది తప్ప ఆచరణలో శూన్యం అన్నారు. ప్రతినిత్యం మహిళలు ఉద్యోగ, పని ప్రదేశాల్లో వేధింపులకు గురవుతున్న చట్టాలు తప్పు చేసిన వారికి చుట్టాలుగా మారుతున్నాయి అన్నారు. బిల్కిస్ బాను అత్యాచారం కేసులో ప్రధాన నిందితులను హారతులు పట్టి జైలు నుండి తీసుకొచ్చిన సాంప్రదాయం బిజెపిది అని వారు ఈ దేశాన్ని ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. భారతమాత పేరు చెబుతూ దేశంలో అనేకమంది మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్నా చోద్యం చూస్తూ ఆద్యం పోస్తున్న బిజెపికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూ కాశ్మీర్లోని కతువ లో 8 ఏళ్ల అసిఫా పై జరిగిన ఉదంతం, మణిపూర్లో రావణకాష్టంలా జరుగుతున్న మహిళలపై దాడులు దురాగతగాలు ఇలాంటి సంఘటనల్లో నిర్లజ్జగా నిందితులను విడుదల చేయాలని వారికి కొమ్ముగాయడం, మహిళా రెజ్లర్ల పోరాటాన్ని చెవిన పెట్టకపోవడం నిందితులకే కేంద్ర ప్రభుత్వం అండగా నిలవడం సభ్య సమాజాన్ని నివ్వెరపరచిందన్నారు. మనువాదం మహిళలకు స్వేచ్ఛ ఉండకూడదని బానిసలుగా బతకాలని శాసిస్తోందని తెలిపారు. అందాల పోటీల పేరుతో మహిళను మార్కెట్ సరుకుగా దిగజారిస్తున్నారని భారతీయ సమాజంలో స్త్రీలు బాలికలపై హింస అత్యాచారాలు ఆగాలంటే కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు రావాలి యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, మండల అధ్యక్షురాలు ఎర్ర సుమలత, మండల నాయకులు తాటిపాముల సంతోష, కొమ్ము అంజమ్మ, పాల్వంచ లక్ష్మి, నాగటి మనోహర, జోగుల ధనలక్ష్మి, కందుల లలిత,ఇర్వి జ్యోతి, గంటెపాకా అశ్విని, పొట్లచెరువు రాధ, పిట్టల పద్మ, బొడ్డుపల్లి సంధ్య, కావేరి, ఎల్లమ్మ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

యాదాద్రి జిల్లాబీరామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 22



అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నాడు రామన్నపేట మండలంలోని తుమ్మల గూడెం పిఏసిఎస్ సెంటర్లోని ధాన్యాన్ని పిఏసిఎస్ సెంటర్ మార్కెట్ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మందడి విద్యాసాగర్ రెడ్డి బెదిరించి ధాన్యాన్ని సీరియల్ లేకుండా తరలించారు. మందడి సాగర్ రెడ్డి తనఇంటి దగ్గర ధాన్యం పోసుకొని బినామీ పేరు మీద ధాన్యాన్ని లారీ లోడ్ చేసి స్థానిక రైస్ మిల్లుకు పంపించారు. దీంతో స్థానిక రైతులు గుర్తించి సంబంధిత అధికారులకు మరియు పిఏ సిఎస్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు మరియు స్థానిక రైతులు పై బిఆర్ఎస్ నాయకులు మాకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ గ్రామంలో కరెంటును కూడా బంద్ చేయించి ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన మాదిరిగా చేస్తే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం సహించదని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పున్న జగన్మోహన్,పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవి, పెద్దగోని వెంకటేశం,పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, బొడ్డు సురేందర్రావు, ఎండి జమీరుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గీతన్నల రణభేరి కరపత్రం ఆవిష్కరించిన గాజుల ఆంజనేయులు

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:నవంబర్ 22:**



కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ గీతన్నల రణభేరి సూర్యాపేట పట్టణంలో ఈనెల 28, 29, 30 తేదీలలో కలిగిస కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ గీత నెల రణభేరి కరపత్రాన్ని శనివారం రామన్నపేట మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు హాజరై ఆవిష్కరించి, మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత వృత్తి చేసే వారందరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నాలుగువేల పెన్షన్ ఇవ్వాలని అలాగే ఎక్స్ గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు పరిశ్రమలు నెలకొల్పి తగిన నిధులు కేటాయించాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులరందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి భావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మునికుంట్ల లెనిన్, మండల నాయకులు బాలగోని నరసింహ, భావండ్లపల్లి సత్యం, ఎర్ర శేకర్, బోయపల్లి శంకర్, బైరు రమేష్, కొత్త మల్లేష్, సుర్వి ఎల్లయ్య, గోపగోని ధర్మరాజు, ఎర్ర సత్తయ్య, బోయపల్లి వెంకటయ్య, బోయపల్లి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మ గూడెంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 22



మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శనివారం స్థానిక తహసిల్దార్ చంద. నరేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడంలో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం చేస్తుందన్నారు. భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఆధునిక పద్ధతులలో భవనం నిర్మాణం చేయడం జరుగుతుందని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్థలదాతలను ఆయన సన్మానించారు. స్థలాన్ని గ్రామపంచాయతీకి భూదానం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మట్టా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు వరబోజు వెంకటేశ్వర్లు, మంజు మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ నిదానం పల్లి ప్రవీణ్, మాజీ వార్డు సభ్యులు తోట యాకయ్య, మట్ట యాకూబ్ రెడ్డి, బక్కిరెడ్డి, స్థల దాతలు తదితరులు ఉన్నారు.

## బీసీ సంఘం జై భారత్ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులుగా యాకేందర్ గౌడ్

తొవ్వ తొర్రూర్. నవంబర్ 22:



బీసీ సంఘం జై భారత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులుగా తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామానికి చెందిన పంజాల యాకేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రమణమూర్తి ఆధ్వర్యంలో నియమించబడ్డట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాలలో బీసీలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు స్వామి వివేకానంద కలలుగన్న వేదాంత మేధస్సు ఇస్లాం శరీరంతో ఉజ్వల భారత్ నిర్మించేందుకు జై భారత్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్మాణం అవుతున్న దేశభక్తి విశాల ప్రజాస్వామ్యం బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రంలోని బీసీలందరూ ఒకటి అయి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా ప్రజా ప్రతినిధులు అయ్యేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని బీసీలందరూ సమైక్యత ఉద్యమంతో బీసీలకు అత్యధిక రిజర్వేషన్లు సాధించేందుకు అందరూ ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు.

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధీ నవంబర్ 22**




వలిగొండ మండలంలోని లోతుకుంట మోడల్ స్కూల్ కు చెందిన గుండు ఉదయ్ భువనగిరిలో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాయి సున్నీస బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 నుండి డిసెంబర్ 5 వరకు ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటారని మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య తెలియజేశారు. ఉదయ్ ని మండల విద్యాశాఖ అధికారి సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులు శేఖర్, సతీష్ రాజ్, సీతారామరాజు, లింగస్వామి, రాజు అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధీ నవంబర్ 22**



రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల లింగయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. మృతుడిది నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన వ్యవస్థాపకులు కందిమల్ల గోపాల్ రెడ్డి స్పందించి మృతుడి కుటుంబానికి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన నాయకులు,కార్యకర్తలు మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి పెరమండ్ల నవీన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చల్ల సత్య ప్రకాష్ యాదవ్,మాజీ గ్రామ వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల పర్వతాలు, యువజన కాంగ్రెస్ నాయకులు నోముల విష్ణు, ముత్యాల శివ కుమార్, నోముల స్వామి, నోముల యాదగిరి, ముత్యాల సాయిలు, పబ్బు ఉషన్, చిప్పలపల్లి ముత్తయ్య, నోముల ప్రతాప్, నోముల మురళి, చిప్పలపల్లి కిష్టయ్య, పుట్నాల భద్రయ్య, లింగయ్య కుటుంబ సభ్యులు ముత్యాల పర్వతాలు ముత్యాల మినయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సగటు మనిషి యొక్క సైకాలజీ

30 వేల తో ఫోన్ 10 లక్షలతో కార్ కొంటాడు
ఆ డబ్బులు లేకుంటే కూడా లోన్ తీసుకొని మరి కొంటాడు
వాటికి ఇన్సూరెన్స్ కూడా చేయిస్తాడు

అదే తనకోసం తన కుటుంబం కోసం 50 వేల రూపాయలతో
ఇన్సురెన్స్ చేయించుకోవడానికి ధైర్యం రాదు
అప్పుడే అన్ని ఖర్చులు గుర్తుకొస్తాయి

అరె బాబు నువ్వే అనేవాడివి
లేకపోతే నువ్వు తీసుకున్న
లోన్ యొక్క EMI పరిస్థితి ఏలా?

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 22.**
మండలంలోని కొత్తపేట–గంధంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,వ్యవసాయ అధికారి రాజు,మండల తహసీల్దార్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు.రైతులు పండించే ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు.రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని సొసైటీ నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్,అన్నపూర్ణ, కారుబోతుల రామ్మూర్తి,రావి వీరభద్రం,పెండ్యాల నాని,రాందేని శ్రీను,గుగులోత్ బాలు,హమాలీ సత్యం,వీరన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ ఉద్యోగి భూకబ్జా రాజకీయం.

**- 13 ఏళ్లుగా సాగు చేస్తున్నరైతు భూమిపై జిపిఓ కన్ను**

**ఏసీబీకి ట్రాప్ ఐ పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్న ఉద్యోగిని**

**తొలగించాలని గ్రామస్తుల డిమాండ్.!**


**- వేధింపులు తాళలేక గతంలో బాధితుడు ఆత్మహత్యాయత్నం.**



చెన్నారావుపేట, నవంబర్ 22, తొవ్వ న్యూస్:
చెన్నారావుపేటకు చెందిన చెలుకలపెల్లి రాజు కు చెన్నారావుపేట గ్రామ శివారు సర్వే నెంబర్ 555/1 లో 38 గుంటల భూమి ఉంది. బాధితుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం.. తాను తన సొంత భూమిలో 13 ఏళ్లుగా వరి పంట వేసుకొని కాస్తు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగి అయినా చెలుకలపెల్లి నర్సింహస్వామి మాదన్నపేట జిపిఓ విధులు నిర్వహిస్తూ తన పలుకుబడిని ఉపయోగించి ఒక స్థానిక విలేకరితో చేతులు కలిపి తన భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడు ఈ క్రమంలో నర్సింహస్వామి పలుమార్లు రాజుతో గొడవపడి దాడికి పాల్పడ్డాడు. అంతేకాకుండా 13 ఏళ్లుగా రాజు సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వ ఉద్యోగి తప్పుడు వాదనలు చేస్తూ భూమి నాదే అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తూ వ్యవస్థను తప్పుడు దారి పట్టిస్తూ రాజును మానసికంగా వేధించడం మొదలు పెట్టాడు నర్సింహస్వామి చేస్తున్న రాజకీయాలు మానసిక వేధింపులు భరించలేక గతంలో ఆత్మహత్యాయత్నం కూడా చేసినట్లు రాజు కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగి ఒక రైతు ప్రాణం తీసే స్థాయికి దిగజారడం దారుణం అంటూ గ్రామస్థులు అన్నారు.భూకబ్జా దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న చెలుకలపెల్లి నర్సింహస్వామి గతంలో ఏసీబీకి ట్రాప్ అయ్యాడని అతనిపై పోలీస్ స్టేషన్లో కూడా పలు కేసులు ఉన్నాయని గ్రామస్తులు గుర్తు చేశారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తిని ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగించడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తిని పదవిలో కొనసాగించడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం ఇలాంటి అక్రమాలకు పరోక్షంగా మద్దతిస్తున్నట్లు భావించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఈ విషయంపై విచారణ చేసి నర్సింహస్వామి పై ఉద్యోగ తొలగింపు చర్యలు తీసుకొని బాధిత రైతు చెలుకలపెల్లి రాజు కు న్యాయం చేయాలని చెన్నారావుపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ చీరలు,
## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి.

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



బయ్యారం,తోవ్వ,నవంబర్ 22.
బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ మైబుబి,వెలుగు ఏపిఎం తిరుమల్ సింగ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, పలువురు,ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్బంగా డ్వాక్రా సంఘాల మహిళలకు చీరల పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించేందుకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు.ప్రభుత్వ పథకాల్లో భాగంగా మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు,500 లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యమే కల్పించామని, చీరల విషయంలో ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదనీ ఇది మన ఆత్మగౌరవం ప్రతి ఆడబిడ్డకు చీర అందుతుందన్నారు.మండలంలో అనారోగ్య కారణాలతో ఉన్నవారికి ప్రభుత్వం నుండి 29 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని మహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ మంగీలాల్,లక్ష్మి, బాబా,చెరుకుపల్లి నర్సయ్య,ఉషోదయ మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న,వెలుగు సీఈఓ లు వీరారెడ్డి,అలీ,వర్షిత,డ్వాక్రా గ్రూపు మహిళా సంఘం వివో నేతలు లక్ష్మీ,సునిత,తదితరులు పాల్గొన్నారు.



## కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ కు విప్లవ జోహార్లు.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 22.
కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ యాకన్న తెలిపారు.చొక్లతండా గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ సంతాప సభ పార్టీ మండల నాయకులు కామ్రేడ్ రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సంతాప సభలో ముఖ్య వక్తగా హాజరైన కామ్రేడ్ యాకన్న మాట్లాడుతూ తన చిన్నతనం నుండి తన కుటుంబం పూర్తిగా కామ్రేడ్ దొరన్న, ఎర్రమల ఎర్రన్నలతో పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో నిస్వార్థంగా పాల్గొన్నారని, తన తల్లిదండ్రుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, బూర్జువా పార్టీలలో చేరకుండా తన చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో నిలబడ్డాడని, తన అమరత్వం పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని వారు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పోడు భూములకు పట్టాల కోసం నిర్వహించిన పోరాటాలలో తను భాగస్వామ్యం అయ్యాడని, అటువంటి నికార్సైన కార్యకర్త లేకపోవడం తీరని నష్టమని, వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు తెలిపారు. కామ్రేడ్ బావ్ సింకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం, చింతా వెంకన్న, తోకల వెంకన్న, నేతకాని రాకేష్, దొడ్డి తిరుమలేష్,వీరబోయిన ఐలయ్య,రాందాస్,గుడిబోయిన రమేష్, వల్లాల బిక్షం, వల్లాల మధు, బానోత్ భక్ష, శివ, బానోత్ బాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం.


**ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు, జాతీయ నాయకులు మార్తినేని ధర్మారావు .**



నర్సంపేట, నవంబర్ 22, తొవ్వ న్యూస్:
నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బన్నా ప్రభాకర్ అధ్యక్షతన,భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఆధ్వర్యంలో బీజేపీకుటుంబసభ్యులు,పాఠశాలఉపాధ్యాయులు ,విద్యార్థులతో కలిసి వందే మాతర గేయం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు ,రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతర గీతం ఎంతో మంది ఉత్తేజ పరిచి యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని అన్నారు,నర్సంపేట నియోజకవర్గంలో జాతీయ వాదాన్ని ముందుకు తీసుకెళ్తూ, భారతీయులం అందరం ఐకమత్యంతో ఉండేలా,మన జాతీయ వాదం కోసం కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లినర్సింహరాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,రాష్ట్ర ఓ బి సి మోర్చా అధికార ప్రతినిధి గడ్డంఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,కార్యక్రమ ఇంచార్జ్ వనపర్తి మల్లయ్య,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ రాజ్,శీలంసత్యనారాయణ,కుంభం కోమల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిజెపి కుటుంబ సభ్యులు మరియు తదితరుల

## బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత

**CWC చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి**




**తొవ్వ ,తోఊరు ప్రతినిధి , నవంబర్ 22:**
బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత అని %జఔజ% చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు
భారత ప్రభుత్వ చట్టం లో భాగము గా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో బాల్య వివాహాలు నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించి , బేటీ బచావో బేటీ పఢావో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టవిరుద్ధం అని బాల్యవివాహాలు చేసి బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అది మనందరి బాధ్యత అని పునర్ఘటించారు ఈ కార్యక్రమంలో సిడిపివో కమలాదేవి , లయన్స్ క్లబ్ సేవా తరుణి ప్రెసిడెంట్ శ్రీదేవి శారద, అంగన్వాడీ సూపర్వైసర్స్, అంగన్వాడీ సభ్యులు, మండల లీగల్ సర్విస్ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ లు, ఆశాలు,పోలీస్ డిపార్ట్మెంట్,డిసిపియు యూనిట్ సఖి సభ్యులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్, దత్తు ఒకేషనల్ కాలేజీ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం.

చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతిపథకంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం.

## నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి.



**చెన్నారావుపేట, నవంబర్ 22, తొవ్వ న్యూస్:**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతిలి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో చీరలు పంపిణీ మొట్టమొదట చెన్నారావుపేట మండలంలో ఎంపిక చేసుకున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామనితెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామనిప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సారథిగా

## భూక్యా ఉమా మురళి నాయక్

**తొవ్వ ,ప్రతినిది ,నవంబర్ 09:**
మహబూబాబాద్ గిరిజన జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి బాధ్యతలను గిరిజన మహిళా ,భూక్యా ఉమా మురళి నాయక్ కు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది ,ప్రస్తుతం ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి మరోసారి అవకాశం ఇస్తారనే ప్రచారం జరుగగా బాబు వయస్సు అనారోగ్య సమస్యల రీత్యా ఆయన వర్గానికే చెందిన ఉమకు కేటాయించారు , ఇక ఉమా మురళి నాయక్ గతంలో మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ ఏఐసీసీ మహిళా కమిటీ లో



సభ్యురాలిగా పీసీసీ మాహిళ విభాగంలో దక్షత తో పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు ప్రస్తుతం ఆమె భర్త మురళి నాయక్ మహబూబాబాద్ శాసన సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఇక ఆమె కు జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావడం పార్టీ నాయకుల్లో సంబరాలు నిర్వహించారు .

# శ్రీ సత్య సాయి బాబా సన్నిధిలో ఎమ్మెల్సీ,

## సాదర స్వాగతం పలికిన ప్రశాంతి నిలయం కమిటీ,

## బాబా ఆశీస్సులు మండల ప్రజలకు కలగాలి,

## ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు,



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 22,**
శ్రీ భగవాన్ సత్య సాయి బబా జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రశాంతి నిలయంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు పాల్గొని పూజలు చేసి బాబా ఆశీస్సులు అందుకున్నారు, శనివారం మండల కేంద్రంలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్య సయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ భగవాన్ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలకు



హాజరైన ఆయనకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాబా ఆశీస్సులు మండల ప్రజలపై నిరంతరం ఉండాలని ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట బాబా మండలి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్. గండేపల్లి తిరుమలరావు. బత్తిని నరసయ్య. వేమిశెట్టి సంతోష్. గండేపల్లి యశ్వంత్. గుగులోతు రవి నాయక్. ఇరుగు వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన

## సుధీర్ రాంనాథ్ కెకెన్



తొవ్వ ,ములుగు , నవంబర్ 22:
ములుగు జిల్లా నూతన ఎస్పీగా సుధీర్ రాంనాథ్ కెకెన్ శనివారం బాధ్యతలు చేపట్టారు , జిల్లాలోని పోలీస్ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు , శాంతి భద్రతలు ,ప్రజల రక్షణ పోలీసుల ప్రధమ కర్తవ్యంగా ఉండాలని మనమంతా శక్తి వంచన లేకుండా ముందుకు సాగుదామని నూతన ఎస్పీ పిలుపునిచ్చారు ,

# అధ్యక్షా చిచ్చు

# రాజీనామా బాటలో వెన్నం..

## ఆశపెట్టి మోసంచేసినా అధిష్టానం ...



తొవ్వ , మహబూబాబాద్ , నవంబర్ 21:
కాంగ్రెస్ పార్టీ లో ప్రజాస్వామ్య పద్ధతిలో జిల్లా పార్టీ ఎన్నిక జరుగుతుందని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ అధిష్ఠానం శనివారం ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు ఇందుకు విరుద్ధంగా జరిగనట్లు జిల్లా లో చర్చనీయాంశంగా మారింది.జిల్లా వ్యాప్తంగా మెజార్టీ మండలాల ,గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ ముఖ్య శ్రేణులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి కే డీసీసీ పదవీ ఇవ్వాలని ముక్తకంఠంతో బహిర్గతంగా జిల్లా అబ్జర్వర్లకు తెలిపారు. కానీ ఏఐసీసీ ప్రకటించిన జిల్లా కమిటీల్లో ఉమా పేరు రావడం సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. పార్టీకి కష్టపడ్డ వారిని కాదని పైరవిలకు తావి ఇచ్చారని చర్చించుకుంటున్నారు . ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో వెన్నెముకగా ఉన్నటువంటి వెన్నం శ్రీకాంత్ రెడ్డి పార్టీకి తన సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే కనుక జరిగితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇదిలా వుండగా ఎంపీ బలరాం నాయక్ వర్గానికి ఈ అధ్యక్షా పదవి ఇవ్వడం మరింత అసహనంగా వుంది అయన వర్గంలోని ఓ నేతకు ఇస్తారని అనుకున్ననేతల ఆశలను అధిష్ఠానము తుంగలో తొక్కి పైరవీలకు పెద్దపీట వేసిందని విమర్శలు వస్తున్నాయ్

### రూల్స్ బ్రేక్ చేసిన కాంగ్రెస్ అధిష్టానం..

కాంగ్రెస్ ఉన్నత శ్రేణుల పదవుల్లో ఉన్న వారి బంధు మిత్రులకు డీసీసీ పదవులు ఇవ్వబోమని అని స్పష్టం చేసిన కాంగ్రెస్ అధిష్టానం ,అందుకు భిన్నంగా వ్యవహరించారని రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ తీరు పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్రమశిక్షణ మారుపేరుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ లో డిసిసి కమిటీ ల ప్రకటన పార్టీ కి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.ఇప్పటికైనా డిసిసి కమిటీ ఎన్నికల పై కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శ్రేణులు వాపోతున్నారు.

# వ్యాగన్ ( POH ) మహబూబాబాద్ నుంచి తరలిస్తే ఉద్యమం తప్పదు

## సిపిఐ ఎం ఎల్ న్యూ డెమాక్రసి

## రాష్ట నాయకులు మండల వెంకన్న

తొవ్వ ,మహబూబాబాద్ ,నవంబర్ 21:
ఎన్నో ప్రజా పోరాటాల తర్వాత జిల్లా కు రానున్న వ్యాగన్ (POH ) పరిశ్రమను ఆదిలోనే వేరే ప్రాంతానికి తరలించే కుట్రలు జరిగితే సహించేది లేదని ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యను కొంత మేరకైనా తగ్గించి జిల్లా కేంద్ర అభివృద్ధికి బీజం పడుతుందని ఆశా పడ్డ ప్రజలను వంచించడం తగదని కేంద్రంలోని భాజపా రాష్టం లోని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ లాంటి గిరిజన



జిల్లాకు కేటాయించిన వ్యాగన్ (%ూాఎ% ) తరలిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని లేని పక్షంలో మరో ప్రజా ఉద్యమంచేయడం జరుగుతుందని హెచ్చరించారు.

